విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

బుధవారం 24 సెప్టెంబరు, 2025 | 4 పేజీలు

ఎల్‌టిపిల సమస్యలు పరిష్కరిస్తాం: నుడా చైర్మన్ కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఎల్టిపిలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. నుడా కార్యాలయంలో బిల్డర్స్‌తో అయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నుడా మీద వారికి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ నుడాను సద్వినియోగం చేసుకునేలా ఒత్తిడి తీసుకుని రావాలన్నారు. ఎల్‌టిపిలు ఫీజ్ తగ్గించేలా కృషి చేస్తానన్నారు. మంత్రి నారాయణతో మాట్లాడి ఎల్ టి పి ఎదుర్కొనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. నుడాను ప్రతి లేవుట్స్ ఓనర్స్ ఉపయోగించుకోవాలన్నారు. చాలా మంది నిర్లక్ష్యంగా ఉన్నారని, అలాంటి వారికీ భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. అక్రమార్కులకు సహకరిస్తున్న వారిని గుర్తించి వారి మీద కూడా చర్యలు తీసుకుంటామన్నారు. కష్టపడి పనిచేసి నుడా అభివృద్ధిని కోరుకునే వారికీ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నుడా సెరాటరీ అల్లంపాటి పెన్సిల్ రెడ్డి, పి.ఓ.హిమబిందు, ఖలేషా, చంద్రహా, కుముధుని, చంద్ర, అధికారులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న

విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారుమంగళవారం సాయంత్రం కలెక్టర్ వారి చాంబర్లో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విభిన్న ప్రతిభావంతుల శాఖలకు చెందిన సంక్షేమ హాస్టళ్ల పనితీరు, విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలపై కలెక్టర్

2

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను అన్ని విధాల ఆదుకుంటుందని నాయకులు కార్యకర్తలు బాధ్యతాయుతంగా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు నాయకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటు, కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు మంత్రి వెల్లడించారు.పార్టీ కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటాం అని తెలిపారు. తనచుట్టూ తిరగడం వల్ల పదవులు రావని క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులు వస్తాయన్నారు. నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నామని.. నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో బాధ్యతగా వ్యవహరించాలన్నారు.ఈసారి భారీ మెజారిటీతో గెలిచామని గత ప్రభుత్వంలో ప్రజలు, కార్యకర్తలు ఇబ్బంది పడ్డారన్నారు. ఇప్పుడు ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వాన్ని గెలిపించి ప్రజలు నిరూపించుకున్నారని ప్రజలు ఆశతో మనవైపు చూస్తున్నారని. వారి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మనం సేవలందిం చాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ కార్యకర్తలు అందుబాటులో ఉండాలని మంత్రి నారాయణ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, టిడిపి సీనియర్ నేత విజయ భాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, టిడిపి ముఖ్య నేతలు నాయకులు పాల్గొన్నారు.

మా ప్రాంతంలో బార్ వద్దు..

పెడితే ఊరుకోం

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణంలోని పుల్లారెడ్డి నగర్ నందు నిబంధనలకు విరుద్ధంగా కొత్తగా నిర్మిస్తున్న బార్ అండ్ రెస్టారెంట్ పై స్థానిక మహిళలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి బార్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని లేకపోతే ఉద్యమానికి సిద్ధమని డిమాండ్ చేసారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు పుల్లారెడ్డి నగర్ మహిళలతో కలసి కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ చాకలికొండ శారద పాల్గొని మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శారద , డాక్టర్ కల్పన, హరీష్ మాట్లాడుతూ పుల్లారెడ్డి నగర్ చాలా ప్రశాంతమైన నివాస ప్రాంతమని, ఇక్కడ సత్యనారాయణ స్వామి ఆలయంతో పాటు, పలు విద్యాసంస్థలు, బ్యాంకులు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాంతంలో బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు చేస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద నిత్యం పూజా కార్యక్రమాలు జరుగుతుంటాయని ఇలాంటి నిర్మాణాల వల్ల భక్తులకు అసౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.తాము ఈ విషయంపై ఇప్పటికే ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డికి, ఆర్డీఓ వంశీకృష్ణ లకు అర్జీలు సమర్పించినప్పటికీ, అధికారులు పట్టించు కోవటం లేదని బార్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అలానే జిల్లా కలెక్టర్ కు కూడా సోమవారం స్పందనా కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్‌ను ప్రశ్నించగా మేము ఎటువంటి నిర్మాణాలకు పర్మిషన్ ఇవ్వలేదని చెప్తున్నారని అక్కడ నిర్మాణం కొనసాగుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఈ బార్ నిర్మాణానికి వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా అందరూ కలిసి వ్యతిరేకిస్తున్నారని ఈ ఉద్యమానికి ప్రజలు కూడా పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పద్మ, సునీత,నరసమ్మ, స్థానికులు కృష్ణారావు, సుబ్బారెడ్డి, సుధాకర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్‌టీ సంస్కరణలతో సామాన్యులకు ఊరట: కేతంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : జీఎస్టీ 2.0 సంస్కరణలతో సామాన్యులకు నెలకు 5 వేల నుంచి 20 వేల వరకు ఆదా అవుతుందని టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో మంగళవారం కేతంరెడ్డి వినోద్‌రెడ్డి రెండో రోజు నెల్లూరు సిటీ పరిధిలోని బాలాజీ నగర్ అన్నపూర్ణ అపార్ట్‌మెంట్ ఏరియాలో జీఎస్టీ సంస్కరణపై స్థానికులకు,చిరువ్యాపారులకు అవగాహన కల్పించారు. ప్రతి దుకాణానికి తిరుగుతూ, స్థానికులను పలకరిస్తూ ఎన్‌డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలపై తెలియజేశారు. నిత్యం ఉపయోగించే వస్తువులపై తగ్గిన పన్నులను వివరించారు. దేశవ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని జీఎస్టీలో సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. జీఎస్టీ 2.0తో ప్రజలు నిత్యం ఉపయోగించే పప్పు, ఉప్పు, చెప్పులు, చీపురు వంటి అనేక రకాల వస్తువులపై జీరో ట్యాక్స్ చేశారని వెల్లడించారు. ప్రపంచ దేశాల్లో భారత దేశాన్ని అగ్ర పథాన నిలిపేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని, త్వరలోనే మూడోఅతిపెద్దఆర్థిక వ్యవస్థగాఎదుగుతుందన్నారుఅటుప్రధానిమోదీసహకారం,ఇటు సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం ఆర్థికాభివృద్ధి చెందుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు

2లో

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : కోవూరులోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ఏరియా హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేయాలని కోరారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శాసనసభలో మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రీ - కన్ స్ట్రక్షన్ చేసేందుకు 2 కోట్ల 85 లక్షలు మంజూరు చేయాలన్నారు. సంజీవిని పథకం ద్వారా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించాలన్న లక్ష్యంతో యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలుకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా వున్న సిబ్బంది కొరతను పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శిథిలావస్థకు చేరిన గైనకాలజీ వార్డు,

2

విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. క్రమం తప్పకుండా కంటి, దంత మొదలైన వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. గిరిజనులకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులను పూర్తిస్థాయిలో ఇప్పించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో గిరిజన పిల్లలందరూ విద్యను అభ్యసించేలా ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులందరూ బాధ్యతగా పనిచేసి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుత ఆయా శాఖల అధికారులు జిల్లాలో హాస్టళ్ల పురోగతిపై కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి మల్లికార్జున్ రెడ్డి, ఎస్సీ, ఎస్ టి, బిసి, మైనార్టీ , విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖల అధికారులు శోభారాణి, ప్రభావతి, వెంకట లక్ష్మమ్మ, హైఫా, మహమ్మద్ అయుబ్ పాల్గొన్నారు.

జీఎస్టీ సంస్కరణలతో సామాన్యులకు ఊరట: కేతంరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)చేశారని గుర్తు చేశారు. అటు సూపర్ సిక్స్ పథకాలు.. ఇటు సూపర్ జీఎస్టీ ద్వారా ప్రజలకు దసరా ముందే వచ్చిందన్నారు. ఎన్నో ఆశలతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, లోకేష్ని, అటు నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, మంత్రి నారాయణను ప్రజలు గెలిపించిన దానికి కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలు నెరవేరుతున్నాయన్నారు. జీఎస్టీ తగ్గడం వల్ల ప్రజలపై భారం తగ్గుతుందని వివరించారు. వ్యాపారం మరింత వృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులుగుడి హరిరెడ్డి,టిడిపికనకేశ్వరరావు, జాన్ డేవిడ్,ఉడాలి సూర్యనారాయణ, కమ్మ పెంచలయ్య చౌదరి, నలిశెట్టి శ్రీనివాసులు, మాధవ్ నాయుడు, షమీమ్, వినయ్, కుక్క ప్రభాకర్, మహిళా నాయకులు జాన్సీ, కుసుమ, భార్గవి, అనుష తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

(మొదటి పేజీ తరువాయి)పురుషులు మహిళల వార్డుల నిర్మాణానికి సంబంధించి 3 కోట్ల 24 లక్షలు నిధులు కేటాయించాలని కోరారు. కోవూరు, బుచ్చిరెడ్డి పాళెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో డయాలసిస్ యూనిట్స్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆమె వైద్యారోగ్య శాఖా మంత్రి దృష్టికి తెచ్చారు. ఎంపి వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో వివిధ పారిశ్రామిక సంస్థల దాదాపు 5 కోట్ల సిఎస్ఆర్ నిధులతో మైపాడు, ఇందుకూరు పేట పి హెచ్ సి ల పునర్నిర్మాణం మరియు బుచ్చిరెడ్డి పాళెం సి హెచ్ సి లో వైద్య పరికరాలు సమకూర్చిన విషయాన్ని ఆమె సభలో ప్రస్తావించారు. కోవూరు ఆసుపత్రికి 2 కోట్ల 85 లక్షలు బుచ్చిరెడ్డి పాళెం ఆసుపత్రికి 3 కోట్ల 24 లక్షలు కొడవలూరు పి హెచ్ సిల రీ కన్స్ట్రక్షన్స్ కోసం నిధులు మంజూరు చేయాలన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారి విజ్ఞప్తి పై వైద్యారోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేసి పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

జివ్వలదిన్నెలో స్వస్త్ నారి శషక్త్ పరివార్ అభియాన్

విశాలాంధ్ర- బిట్రగుంట : బోగోలు మండలం పరిధిలోని జువ్వలదిన్నెలో వైద్య ఆరోగ్య శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగాస్వస్త్ నారిస్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించి 73 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గర్భవతులకు పౌష్టికాహారం అందజేయడంజేసి,గర్భాశయ క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, నోటి క్యాన్సర్ కి సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.రక్తదానం, అవయవదానం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.పై కార్యక్రమంలో గ్రామ పెద్దలు కడియాల. గోవిందయ్య, సర్పంచ్ మామిడి గోవిందయ్య, కుర్రు. బాలకృష్ణ, కుర్రుకొండయ్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిత్యప్రశాంతి, హెల్త్ సూపర్ వైజర్ వసంత, ఐ.సి.డి.యస్ సూపర్ వైజర్ హైమవతి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యసిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. స్వస్త్ నారి శషక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రామ్ లోభాగంగాబుధవారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఏనుగుల బావి గ్రామం నందు , మరియు మధ్యాహ్నం 1:00 నుండి సాయంత్రం 4:00 వరకు ముంగమూరులో నిర్వహించనున్నటు వైద్యాధికారి డా.రామకృష్ణ తెలిపాడు.

మండల జన విజ్ఞాన వేదిక మండల కార్యదర్శిగా వి.శరత్ బాబు



విశాలాంధ్ర-కందుకూరు : జన విజ్ఞాన వేదిక కందుకూరు మండల కార్యదర్శిగా వెల్లటూరి శరత్ బాబునియమించబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతరం సమాజం పట్ల సహేతుక దృక్పథంతోవిజ్ఞానయుతంగా ముందుకు సాగాల న్నారు. అంధ విశ్వాసాలకు దూరంగా నేటి యువత పయనించాల్సిన అవసరం, ఆవశ్య కత ఉందని, నేటి ఆధునిక యువత శాస్త్రీయ దృక్పథంతో,వివేచనతో క్రియాత్మకముగా జీవనయానం సాగించాలని శరత్ బాబు సూచించారు.జన విజ్ఞాన వేదిక మండల కార్యదర్శిగా శరత్ బాబు నియామకం పట్ల పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలను తెలియజేశారు.

ఇసుక మాఫియా అనుమతిచ్చిన డాన్ఎవరు..? మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఆత్మకూరు నియోజకవర్గంలో అసలు ఏ విధమైన అనుమతి లేని పెరుమాళ్లపాడులోని ఇసుక రీచ్ కు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి అనుమతి తెచ్చిన మాఫియా డాన్ ఎవరు, ఆ రోడ్డు నిర్మాణానికి కలెక్టర్ ఏ విధంగా అనుమతిచ్చారు, అంటే ఇసుక అక్రమ మాఫియా డాన్ ఏ విధంగా ఆత్మకూరు నియోజకవర్గంలో ఇసుక మాఫియా చేపడుతున్నారో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. వైఎస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ సంగం మండలం పెరమన సమీపంలో గత ఐదు రోజుల క్రితం అధిక టన్నేజీతో వస్తున్న ఇసుక ట్రిప్పర్ ఢీకొనడంతో రెండు కుటుంబాలకు చెందిన ఏడు మంది అక్కడికక్కడే మృతి చెందారని అన్నారు.ఆ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాల్లోని చిన్నారులు దిక్కులేని వారయ్యా రన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో జరిగిన ఈ ప్రమాదంపై స్థానిక మంత్రి స్పందిస్తూ నాలుగు లైన్ల రోడ్లు మంజూరు చేయాలని కోరడం ఏమిటో అర్థం కాలేదని, మృతుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిందిపోయి ఇలా మాట్లాడడం ఏమిటన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఇసుక మాఫియా డాన్ వివిధ ఇసుక రీచ్ ల ద్వారా ఇసుక అక్రమ రవాణాచేస్తూ రోజుకు 150 ట్రిప్పర్లకు తిప్పుతున్నారని, దీని ద్వారా ఆయన ఆదాయం రోజుకు రూ.35 లక్షల నుండి రూ.50 లక్షల వరకు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఆత్మకూరు నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితుల గురించి ఒక్కసారి గమనించాలన్నారు. ముఖ్యంగా మేము డిమాండ్ చేస్తున్న విషయాలను మీ దృష్టికితీసుకొస్తున్నామన్నారు. మృతి చెందిన దళితులకు ఒక్కొక్కరికి రూ.50లక్షల వంతున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు.పెరమన రోడ్డు ప్రమాదంపై స్వతంత్ర కమిటీతో దర్యాప్తు చేయించాలని, నివేదిక వచ్చిన తరువాత నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ పూర్తిగా నిలుపుదల చేయాలని, బెల్ట్ షాపులన్నింటిని మూసివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ముఖ్యంగా పీ4 కార్యక్రమం ద్వారా మీరు చేపడుతున్న కుటుంబదత్తత కార్యక్రమంలో ఇక్కడి ఇసుక మాఫియా డాన్ చేత ఒక్క కుటుంబాన్ని అయినా దత్తత తీసుకునేలా చూడాలని కోరుతు న్నామని అన్నారు.ఈ సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, జోనల్ మహిళా అధ్యక్షురాలు మహిళ గౌరీ, ఆత్మకూరు జడ్పిటిసి లక్ష్మీ ప్రసన్న , జిల్లా బూత్ కమిటీ విభాగం అధ్యక్షులు బాల్రెడ్డి సుధాకర్ రెడ్డి రఘునాథరెడ్డి , శ్రీనివాస నాయుడు ,ఇతర నాయకులు పాల్గొన్నారు.

పోర్టు పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-కందుకూరు : రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులను చూడటానికి రావడం దేశద్రోహమా లేక ఉగ్రవాద చర్య అని మాజీ మంత్రివర్యులు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని.గోవర్ధన్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న తరుణంలో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం రామాయపట్నం పోర్టుకు నిధులు కేటాయించి 51 శాతం పూర్తి చేస్తే ఆ పనులను సందర్శించడానికి వచ్చిన మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవును నిర్బంధించటం, టంగుటూరు జాతీయ రహదారిపై పోలీసులను మోహరించి నాతో పాటు పార్టీ కార్యకర్తలను, నాయకులను ఎటువంటి నోటీసులు అందించకుండా నిర్బంధించడం ఏమాత్రం సరైన చర్య కాదని అన్నారు. రామాయపట్నం పోర్టు ఈ. ఈ ఐదుగురు ప్రజాప్రతి నిధులతో పాటు రైతు ప్రతినిధులను అనుమతిస్తామని చెప్పి పోలీసులను ఉపయోగించి అడ్డుకోవడంలో స్థానిక శాసనసభ్యుడు, కూటమి ప్రభుత్వ గుట్టు రట్టు అవుతుంది అనుకున్నారో ఏమో పోర్టు నిర్మాణాన్ని పరిశీలించకుండా నిర్బంధాన్ని ప్రయోగించారు. కార్యకర్తలు,నాయకులు తప్పు చేయనంత కాలం మనం భయపడాల్సిన అవసరం లేదు. ఒకవేళ పోలీసులు అరెస్టు చేసి లాఠీ ఛార్జ్ చేస్తే మొదట దెబ్బ నా మీద లేదా మీ ఇన్చార్జి మధుసూదన్ యాదవ్ మీద పడుతుంది. 2029లో తేల్చుకుందాం అని అన్నారు. ఇండో సోలార్ పరిశ్రమకు చేవూరు ప్రాంతంలో ప్రజల భూములు ఇస్తే చంద్రబాబు నాయుడు బీపీసీఎల్ తో ఒప్పందం చేసుకొని కరేడు వ్యవసాయ భూముల్లోకి ఇండో సోలార్ను బలవంతంగా నేడుతున్నారని చేవూరు రైతులను, కరేడు రైతులను అందర్నీ ఇబ్బంది పెట్టి తమ స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారు తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయటం లేదని అన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పోర్టు నిర్మాణ సందర్శన వచ్చిన నాయకులను, కార్యకర్తలను అడుగడుగున పోలీసులు నిర్బంధం చేసి భయభ్రాంతులకు గురి చేయటం, పోలీసులు ఉదయం నుంచి నన్ను వెంటాడుతూ కందుకూరు నడిరోడ్డులో ఆపివేయటం దుర్మార్గమైన చర్య అని అన్నారు. జిల్లా అధ్యక్షుడును టోల్ గేట్ వద్ద ఆపి పోర్ట్ నిర్మాణ పనులు పరిశీలించకుండా ఆపటం కూటమి ప్రభుత్వ భయానికి నిదర్శనమని అన్నారు. తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, బిల్లా రమణయ్య, పాశం కొండయ్య, వెలిచెర్ల ధనకోటి, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు అనుమోలు లక్ష్మీనరసింహం, గుడ్లూరు మండలం అధ్యక్షులు కాపులూరి కృష్ణ, లింగసముద్రం మండలం అధ్యక్షులు నోటి వెంకటేశ్వర రెడ్డి,రావులకొల్లు బ్రహ్మానందం, మర్లపాటి ఆదాము నలమోతు చంద్రమౌళి,తల్లపనేని గోపి, గొర్రెపాటి శ్రీనివాసులు , కూరపాటి వెంకట్రామిరెడ్డి, రేణమాల అయ్యన్న, బద్దిపూడి జయరాం, దగ్గుమాటి కోటయ్య, యరమాల నాగభూషణం, కొల్లిపర శ్రీనివాసులు, కాపులూరి మధు, పాలవల్లి అమర్నాథ్ రెడ్డి, రవిరాజు, దొడ్డం రెడ్డి మదన్మోహన్ రెడ్డి, నక్కా విజయ్ కుమార్, అప్పన బోయిన రాజేష్, షేక్ రహీం, కోటు కోటయ్య, తాటిపర్తి రమేష్, ఈర్ల. వెంకటేశ్వర్లు, పులి రమేష్, నగళ్ళ నారయ్య, నక్కల కళ్యాణ్, పర్రె సుబ్బారాయుడు, ఇమ్మని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

బలిజ పాలెంలో పోషణ్ మహా కార్యక్రమం

విశాలాంధ్ర -ముత్తుకూరు మండల కేంద్రంలోని బలిజపాలెం అంగన్వాడి కేంద్రంలో మంగళవారం 8వ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఇందుకూరుపేట ఐసిడిఎస్ ఏసిడి పి ఓ రాజ్యలక్ష్మి తెలిపారు. తక్కువ ఖర్చుతో పోషక విలువలు కలిగిన పోషకాహారాన్ని ఏ విధంగా తీసుకోవాలి, అలాగే పౌచుకాహారం అంటే ఏమిటి, ఆకుకూరలు ఏ విధంగా తీసుకోవాలి వంటి విషయాలను ఆమె తెలియజేశారు. అలాగే స్నాక్ ఉన్న ఫుడ్స్, జింక్ ఫుడ్స్ తినడం వల్ల కలిగే నష్టాలు వివరించారు. అలాగే చక్కెర వ్యాధి, స్థూల కాయం రాకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలి, ఆయిల్ కూడా తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అమ్మనమ్మ, ఐసిడిఎస్ వర్కర్ వెంకటసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చేపట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్విని చేసుకోవాలని వలేటివారి పాలెం మండల వ్యవసాయ శాఖ అధికారి కెవి శేషారెడ్డి తెలిపారు.మంగళవారం వలేటివారి పాలెం రైతు సేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ పంటలలో చీడ పీడలు నివారణకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. యూరియా వాడకం పై అవగాహన సదస్సు నిర్వహించారు.అధిక మోతాదులో ఎరువులు, పురుగు మందులను వినియోగించరాదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది హరికృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిని జిల్లా చేయాలని నాయీ బ్రాహ్మణుల వినతి

విశాలాంధ్ర- ఉదయగిరి: మెట్ట ప్రాంతమైన ఉదయగిరిని జిల్లా చేయాలని నాయి బ్రాహ్మణులు స్థానిక తాసిల్దార్ రామ్మోహన్‌కు మంగళవారం వినతి పత్రం అంద జేశారు మొదటిగా జిల్లా ఏర్పాటు కు సాధ్య సాధ్యాలపై డాక్యుమెంట్ రూపంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరేళ్లగా జిల్లా ఏర్పాటు అవగాహన ఉద్యమాలు నిర్వహిస్తున్నా మన్నారు. పాలకులు ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా ఏర్పాటు చేయడమే ఏకైక మార్గమ న్నారు. జిల్లా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో విద్యా వైద్యం రోడ్లు సాగు తాగునీరు అన్ని రకాలుగా అభివృద్ధి పరంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణులు వల్లూరు ప్రసాద్, గాజులపల్లి నారాయణ, ఏపీలగుంట సునీల్, మైదుకూరు శ్రీనివాసులు వల్లూరు వెంకటేశ్వర్లు, చిరువెళ్ల ఉదయ్, వల్లూరు వెంకటరత్నం పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో పోషణ కార్యక్రమం

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలంలోని కొమ్మలపూడి గ్రామ అంగన్వాడి సెంటర్లో మంగళవారం పోషణ కార్యక్రమాన్ని మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మజ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు జిడిపిఓ విజయలక్ష్మి పర్యవేక్షణలో సూపర్వైజర్ పద్మజ ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమంలో తల్లులకు బాలింతలకు అవగాహన కల్పించారు. .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు: సంతోషమ్మ, సీతారావమ్మ, రమణమ్మ, సురేఖ,విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న బిజెపి నాయకులు

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణంలోని జనార్ధన కాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన " స్వస్త్ నారి సశక్తి అభియాన్ పరివార్ " నందు భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు జిల్లా ఎస్. టి. మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాదం వైకుంతం కిసాన్ మోర్చా బాధ్యులు నవ్వులూరి రాజేష్ సోషల్ మీడియా ఇన్చార్జి తుమ్మపూడి శివ మహేశ్వరరావు పాల్గొని భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాలలో భాగంగా పట్టణంలోని వివిధ వర్గాల ప్రజలు ఆరోగ్య శాఖ అందిస్తున్న సేవలను ఇలాంటి వైద్య శిబిరాల ద్వారా పొందాలని, సంపూర్ణ ఆరోగ్యాలతో కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు.

కలువాయిలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్

విశాలాంధ్ర-కలువాయి : కుల్లూరు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మంగళ వారం మండల కేంద్రమైన కలువాయి ఎంపీపీ మెయిన్ స్కూల్ నందు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము నిర్వహించారు. ఇందులో ముఖ్యముగా మహిళలకు అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. క్షయ వ్యాధి పరీక్షలు, బోదకాలు వ్యాధి పరీక్షలు, రక్తహీనత పరీక్షలు మరియు పీఎం జేఏవై రిజిస్ట్రేషన్ మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చల్లా రఘురామిరెడ్డి, దండు పెంచలయ్య (డీపీ), వైద్యాధికారులు, డాక్టర్ అన్వర్‌భాష డాక్టర్ శ్రీధర్, ఎంపీహెచ్‌ఈఓ అలీం అహమ్మద్, సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, ఏఎన్ఎంలు, ఎంల్‌హెచ్‌పిలు, ఆశ వర్కర్లు అంగన్వాడీ సూప ర్వైజర్ రాజేశ్వరి ,ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రో టెక్నాలజీ ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు

విశాలాంధ్ర -మనుబోలు: వ్యవసాయంలో ప్రో టెక్నాలజీ ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చు అని మనుబోలు వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య అన్నారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ సాంకేతిక పద్ధతుల ద్వారా వ్యవసాయంచేస్తే తక్కువ పెట్టుబడి సరిపోతుం దన్నారు. కొమ్మలపూడి గ్రామంలో గతంలో డ్రోన్ సబ్సిడీతో పంపిణీ చేశామని పిడూరు గ్రామానికి లక్ష్మీ నరసింహ పురం గ్రామాని కి డ్రోన్లను ప్రభుత్వం మంజూరు చేయించింది అన్నారు. వీటిని త్వరలోనే రైతులకు అందజేస్తా మన్నారు. ప్రభుత్వం అన్ని రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. రైతులు దానికి సంబంధించిన అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పతాప్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-కావలి: నేడు కావలి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గృహానికి అతిథులుగా విచ్చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన, తాడిపర్తి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మరియు అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తదితరులు వున్నారు.

ఓఅండ్ఎం నిధులు మంజూరు చేసి కాలువల మరమ్మత్తులు చేపట్టాలి

- అసెంబ్లీలో ప్రస్తావించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి : ఇరిగేషన్ కాలువలు సక్రమంగా లేక కావలి నియోజకవర్గ రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఓఅండ్ఎం నిధులు మంజూరు చేసి కాలువల మరమ్మత్తులు చేపట్టాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అసెంబ్లీలో తెలిపారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాలను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైం దని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రైతులు ఎంతో శ్రమకోర్చి పంట పండిస్తున్నారని తెలిపారు. కావలి నియోజకవర్గంలో రైతులు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కావలి నియోజక వర్గంలో 93 చెరువులు ఉన్నప్పటికీ, వాటి మరమ్మతులకు అవసరమైన ఓఅండ్ఎం నిధులు ఇప్పటివరకు కేటాయించ లేదన్నారు. 67.93 కిలోమీటర్ల పొడవైన కావలి కాలువకు కూడా గత కొన్ని ఏళ్లుగా సంరక్షణ నిధులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రబీ సీజన్‌లో పంటల సాగు ప్రమాదంలో పడకముందే, కావలి నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకోవడానికి తక్షణం ఓఅండ్ఎం నిధులు మంజూరు చేయాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

జువ్వలదిన్నెలో ప్రధానమంత్రి సేవా పక్షోత్సవాలు

15

విశాలాంధ్ర-బిట్రగుంట : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ పుట్టినరోజు సందర్భంగా నిర్వహిస్తున్న సేవ పక్షోత్సవ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీలో సచివాలయం నందు బిజెపి మండల అధ్యక్షులు వీరాల శ్రీనివాస్ యాదవ్ మరియు సేవాపక్షోత్సవ కమిటీ సభ్యులు ఉచితవైద్య శిబిరంనిర్వహించారు. నెల్లూరు జై భారతి వైద్యశాలవైద్యుల బృందంచే నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి.జె.పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాలాద్రి, జిల్లా ట్రెజరర్ మరియు మండల ఇంచార్జ్ సి.వి.సి సత్యం, సేవా పక్షోత్సవ కో కన్వీనర్ మామిడి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు నూకసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, గూపి కృష్ణ యాదవ్, పసుపులేటి సూర్య, కొండూరు పోలయ్య, మహిళా అధ్యక్షురాలు నూకసాని రాజ్యలక్ష్మి, గోవింద రాజు, సము ద్రాల వెంకటేశ్వర్లు, ఆవుల అరుణ్ కుమార్, అంకయ్య, కొండూరి పార్వతమ్మ, మారు బోయిన శ్రీనివాసులు, ఎల్లంగారి మోహన్, సుధాకర్, నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశాల మేరకు తహసీల్దార్ అనీల్ కుమార్ మంగళవారం పరిశీలించారు. డాక్టర్ గోపీనాథ్ సమక్షంలో హాస్పిటలోని పెషేంట్ వార్డులను, ల్యాబ్ రూమ్, మెడికల్ స్టోర్ లను పరిశీలించి, పేషెంట్లకు అందుతున్న వైద్య సదుపాయాలు గురించి డాక్టర్ గోపినాథ్ ని అడిగి సమాచారం తెలుసుకున్నారు. ఆయన వెంట రెవిన్యూ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన కుటుంబ వ్యవస్థను నిర్మించాలి

విశాలాంధ్ర- కావలి: డాక్టర్ మహేష్ ఆరోగ్యవంతమైన స్త్రీ సంపూర్ణ ఆరోగ్యంవంతమైన కుటుంబ వ్యవస్థను నిర్మించాలని వెంగళరావునగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి యం మహేష్ పేర్కొన్నారు కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ లో మంగళవారం స్వస్థనారి స్వశక్తి పరివార్ అనే కార్యక్ర మాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది దీనిని నిర్వహించినారు వైద్యాధికారి ఎం మహేష్ మాట్లాడుతూ స్త్రీ ఆరోగ్యంగా ఎదిగి ఆరోగ్య వంతమైన కుటుంబాన్ని నిర్మించాలని పిలుపునిచ్చినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ టీ లక్ష్మీ నరసయ్య టిబి సూపర్వైజర్ ప్రసూన సూపర్వైజర్లు సి ఓ ప్రసాద్ సునీత ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ బిబి సుభాషిని అనిల్ రమణయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు తదనంతరం అంగన్వాడీ కార్యకర్తల చేత పోషక విలువలపై ప్రదర్శన నిర్వహించినారు ఈ కార్యక్రమంలో స్త్రీలు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు

కోవూరులో వీధి దీపాలకు మరమ్మత్తులు

విశాలాంధ్ర-కందుకూరు :కందుకూరు మండలంలోని కోవూరు పంచాయతీలో వీధి దీపాలకు మరమ్మ త్తులు చేయించినట్లు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. మంగళవారం సర్పంచ్ ఆధ్వర్యంలో వీధిలైట్లకు మరమ్మ తులు చేయించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ వీధి దీపాలు మరమ్మతులకు గురై వీధి దీపాలు వెలగడం లేదని గుర్తించడం జరిగిందన్నారు. సర్పంచ్ పర్యవేక్షణలో విద్యుత్ సిబ్బంది మరమ్మతులు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.

పోషక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం:సూపర్వైజర్

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: గర్భిణీలు, బాలింతలు మంచి పోష కాలు ఉన్న ఆహారం తీసు కుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. మంగళవారం కందుకూరు ప్రాజెక్ట్ వలేటివారి పాలెం మండలం సీడీపీఓ కె.ఉషారాణి సూచనల మేరకు మాలకొండ అంగన్వాడీ సెంటర్ లో పోషణ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపెర్వైజర్ సునీత అంగన్వాడీ కార్యకర్తలు పార్వతి, కోటేశ్వరి ఆయా సుశీల గ్రామస్థులు పాల్గొన్నారు

ప్రభుత్వ భూములు పరిశీలన

విశాలాంధ్ర -మర్రిపాడు: మర్రిపా డులో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను ఆత్మకూరు ఆర్డిఓ బి. పావని, తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం పరిశీలించారు. 1083,1165,1167 సర్వే నెంబర్స్ గల భూములు ఆక్రమణకు గురవుతున్నట్టు గుర్తించి బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ హెచ్చరించారు. వీరి వెంట ఆర్ ఐ సాయికిరణ్, సర్వేయర్ సుదర్శన్ తదితరులు ఉన్నారు.

అంగన్వాడి కేంద్రాలలో హెల్పర్ల నియామకం

విశాలాంధ్ర- ఉదయగిరి: అంగన్వాడి హెల్పర్స్ ఇంటర్వ్యూలకు పదిమంది హాజరైతే 9 మందిని ఉదయగిరి, సీతా రాంపురం, వరికుంట పాడు మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో మంగళవారం నియమితులైనట్లు ఉదయగిరి ఐసిడిఎస్ సిడిపిఓ పుణ్యవతి తెలి పారు. హెల్పర్లుగా నియమిస్తూ నియామక పత్రాలు సిడిపిఓ కార్యాల యంలో ఇవ్వడం జరిగింది. వీరికి ఈనెల 9,11వ తేదీలలో ఆత్మకూరు కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. వారిలో ఎంపిక కాబడిన 9 మందికి హెల్పర్లుగా నియమిస్తూ ఆమె ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ షేక్. షాను పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు చర్యలు చేపట్టాలి

అసెంబ్లీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: నెల్లూరు జిల్లాలో రైతులు సుమారు 3 లక్షల ఎకరాల్లో రెండో పంటగా వరి సాగు చేశారు.సుమారు 9 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది ప్రధానంగా కోవూరు, సర్వేపల్లి, కావలి నియోజకవర్గాల్లో ఈ పంట సాగు జరిగింది1010 రకం ధాన్యం కొనుగోలు చేయలేమని అధికారులు తేల్చేయడంతో రైతులు కూడా ప్రత్యామ్నాయం చూసుకున్నారు.కానీ కేవీఎం తదితర వెరైటీల ధాన్యం కొనుగోళ్లను ఇప్పటి వరకు ప్రారంభించలేదన్నారు. రాష్ట్రమంతా మొదటి పంట సీజన్ అయితే మాకు మాత్రం రెండో పంట 2017-18లో 49 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. 2019-20లో 1.22 లక్షల టన్నుల ధాన్యాన్ని రెండో పంట సీజన్‌లో ప్రభుత్వం కొనుగోలు చేసింది. జిల్లాలో నీరు అందుబాటులో ఉన్నప్పుడే రైతులు రెండో పంట పెడతారు.సోమశిల, కండలేరు జలాశయాల్లో నీరు పుష్కలంగా అందుబాటులో ఉండటంతోనే రైతులు రెండో పంట పండించుకున్నారు.ఒక్కో క్వింటాలుకు కనీస మద్దతు ధర కంటే నాలుగైదు వందలకు తగ్గించి దళారులు కొనుగోలు చేస్తున్నారు. రైతులు పుట్టి(860 కిలోలు)కి నాలుగైదు వేల రూపాయలు నష్టపోతున్నారు.ఎకరాకు నాలుగు పుట్ల చొప్పున రైతులకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు నష్టం వస్తోంది.సన్న రకమైన కేవీఎం ధాన్యాన్ని మధ్యాహ్న భోజన పథకం కోసమైనా రైతుల నుంచి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరుతున్నాం.ఇది చాలా ముఖ్యంగా విషయం పరిగణించి రెండు, మూడు రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని జిల్లా రైతుల తరపున వేడుకుంటున్నాను.

కలెక్టర్‌ను కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కలెక్టర్‌ను జిల్లాకు చెందిన జనసేన నాయకులు కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కలిశారు. జిల్లాలో పలు సమస్యల గురించి కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,సీనియర్ నాయకులు మల్లికార్జున్ యాదవ్, కార్యాలయం ఇన్చార్జి జమీర్,రూరల్ నాయకుడు శ్రీపతి రాము,మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ ఈగి సురేష్,జనసేన నాయకులు బెల్లపు సుధామాధవ్, ఏటూరి రవికుమార్, గుత్తి శ్రీకాంత్, పెనేటి శ్రీకాంత్,హరి,రాజేష్ పాల్గొన్నారు.

గాయత్రీ దేవి అలంకారంలో పోలేరమ్మ

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు కోదండరామా పురం దేవాంగుల వీధిలో వెలసి ఉన్న గాయత్రీ దేవి అలంకారంలో శ్రీ పోలేరమ్మ అమ్మవారికి మంగళ వారం పంచామృతాలతో పసుపు కుంకుమలతో అభిషేకం నిర్వహించారు. దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా పోలేరమ్మ అమ్మవారు రెండవ రోజు గాయత్రి అలంకారంలో భక్తులందరికీ దర్శనమి చ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా నీలిశెట్టి విజయకుమార్, సుమతి కుమారుడు హర్ష వ్యవహరించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు భక్తులందరికీ అందజేశారు.

దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపిన చంద్రబాబు

పారా స్పోర్ట్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు టిసి మాల్యాద్రి నాయుడు

విశాలాంధ్ర-కావలి: రాష్ట్రంలో దివ్యాంగుల జీవితాలలో వెలుగుల నింపిన గొప్ప నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పారా స్పోర్ట్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు టిసి మాల్యాద్రి నాయుడు తెలిపారు. మంగళవారం పట్టణంలోనే స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ టీచర్స్ రిక్రూట్మెంట్ లో పారా స్పోర్ట్స్‌లో మెరిట్ కోటాలో ఉన్న 15 మంది దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం వారి జీవితాల్లో వెలుగులు నింపటం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘనతే అని కొనియాడారు. దివ్యాంగుల కోసం జీవో నెంబర్ 4ను తీసుకొచ్చి 3% రిజర్వేషన్ కల్పించిన ఘనత కూడా చంద్రబాబుదే అన్నారు. పారా ఒలింపిక్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27 నుండి ఢిల్లీలో అక్టోబర్ 7 వరకు ప్రపంచస్థాయి పారా అథ్లెటిక్స్ జరుగును అని ఈ క్రీడల్లో జిల్లా నుంచి తన పేరును, పారా స్పోర్ట్స్ కమిటీ కార్యదర్శి కటారి యాదగిరి, ఇంటర్నేషనల్ ప్లేయర్ వి భవాని లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందల సంస్థల గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాష పాల్గొన్నారు.

వాసవి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు దసరా శరన్నవరాతలు లో భాగంగా మొదటి రోజున వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు వీరాస్వామి ఆధ్వర్యంలో వారి ఇంటి దగ్గర నుంచి వాసవి అమ్మవారికి పసుపు, కుంకుమ, పట్టు వస్త్రములు, పూలు, పండ్లు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులతో వాసవి అమ్మవారి ఆలయానికి విచ్చేసి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో అలయకమిటి గౌరవాధ్యక్షులు కందుకూరి సత్యనారాయణ,గ్రంధి రమేష్ ఏఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య దంపతులు,కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తట వర్తి రమేష్, అమర వేదగిరి సుబ్బారాయుడు గుప్తా,కనమర్లపూడి నారాయణ,అనుమల శెట్టి శివ,గాథంశెట్టి వేణుగోపాల్, యేల్చూరి రవి,బొగ్గవరపు సత్య,అమర నాగేశ్వరరావు, జలదంకి రమణయ్య,మోదరన్ నరసింహ రావు, మరియు అలయకమిటి నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారినిదర్శించుకున్నారు. అనంతరం దేవస్థానం వారు భక్తి కీర్తనలు,భజనలు,నిర్వహించి అమ్మవారు తీర్థ ప్రసాదాలు భక్తులు, స్వకరించారు.

పి 4 పై శిక్షణ

విశాలాంధ్ర- ముత్తుకూరు: పి4 సర్వేపై ప్రభుత్వ వారు ప్రవేశపెట్టిన పి4. జి ఎస్ డబ్ల్యు ఎస్ ఎఫ్ ఏపీపీ పి 4గురించి మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, అందరూ సచివా లయ సిబ్బందితో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో ప్రత్యూష తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం నందు యాప్ ఇన్స్టాల్ చేయుట పనితీరు పై అందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకే బంగారు కుటుంబాలకు కావలసిన అవసరాలను గుర్తించి యాప్ లో నమోదు చేయుట మొదలగు పలు అంశములు పైన పూర్తి చేయుటకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శివ భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై ఎల్ఐసి ఉద్యోగుల హర్షం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఎల్ఐసి బీమా ప్రీమియం లో జీఎస్టి తగ్గింపుపై ఎల్ఐసి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎల్ఐసి ఆఫీసులో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. జాతీయ,రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి నాయకత్వాలు మేరకు ప్రధానమంత్రి మోడీకి, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ మేనేజర్ మాట్లా డుతూ మేక్ ఇన్ ఇండియాను, మేడిన్ ఇండియాగా ప్రజలకు తెలియజేయడానికి, భారత ప్రధాని జీఎస్టిని తగ్గింపు చేయడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి ప్రభాకర్, ఎల్ఐసి బ్రాంచ్ ప్రెసిడెంట్ టి.రమేష్, ఆత్మకూరు బ్రాంచ్ ప్రెసిడెంట్ పడవల శ్రీనివాస్ యాదవ్, ట్రెజరర్ ఓబుల్ రెడ్డి, మాల్యాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గాదేవి సేవలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గ అమ్మ వారిని దర్శించుకున్నారు. మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, సవితతో పాటు ఎమ్మెల్యేలు పరిటాల సునీత, గల్లా మాధవి , మిరియాల శిరీష, బండారు శ్రావణిశ్రీ, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మలతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించి సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతమ్మ ఆకాంక్షించారు.

నిరుద్యోగ సమస్యపై

అసెంబ్లీలో చర్చించాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాష్ట్ర ఖాళీగా ఉన్నటువంటి అన్ని శాఖల్లో పోస్టులు భర్తీకి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలి అని డిమాండ్ చేస్తూ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.అందులో భాగంగా నెల్లూరులో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ భృతి 3000 ఇవ్వాలని తీర్మానం చేయాలిని రాష్ట్ర వ్యాప్తంగానిరుద్యోగ సమస్యలు పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితిపిలుపులో భాగంగా నెల్లూరు కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించామని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మున్న అన్నారు. ఖాళీగా ఉన్న అన్ని శాఖల్లో పోస్టులు భర్తీ చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు షేక్ గౌస్ బాషా సర్దార్ మీరా వాసుదేవ రెడ్డి మనోహర్ షాజహాన్ దిలీప్ అహ్మద్ నయాజ్ పాల్గొన్నారు.

చుంచులూరులో స్వస్థ నారి స్వస్తిక్ పరివార్ అభియాన్

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల పరిధిలోని చుంచులూరు గ్రామంలో స్వస్థ నారి స్వస్తిక్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మర్రిపాడు వైద్య అధికారి డా.గోపినాథ్ ఆదేశానుసారము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జత్యత మాట్లాడుతూ మహిళలు,పిల్లలు శ్రేయస్సు కోసం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జగన్,ఎం.ఎల్.హెచ్.పి కృపావరం,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నాగిరెడ్డి,సౌజన్య రాణి, సుప్రియ,ఆశా కార్యకర్తలు ఉమారాణి, తిరుపతమ్మ,104 సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి,తిరుపాలమ్మ,నాగమణి,గర్భిణీలు,కిశోర బాలికలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.